స్కావెంజర్ పోస్టుకు దరఖాస్తులు

గీసుగొండ, ఆగస్టు 11: వంచనగిరి కేజీబీవీలో స్కావెంజర్ పోస్టుకు ఈ నెల 16లోగా దరఖాస్తు చేసుకోవాలని ఎంఈవో సత్యనారాయణ సూచించారు. అభ్యర్థి 7 తరగతి పాసై మండలానికి చెందిన మహిళ అయి ఉండాలన్నారు. దరఖాస్తుతోపాటు స్టడీ సర్టిఫికెట్, రెండు పాస్‌ఫోటోలతో జిరాక్స్ పత్రాలను పాఠశాలలో అందజేయాలని సూచించారు.

వ్యక్తి అదృశ్యం

గీసుగొండ, ఆగస్టు 11: వరంగల్ 16వ డివిజన్ కీర్తినగర్ కాలనీకి చెందిన కొంపల్లి రాజు శనివారం ఉదయం ఇంటి నుంచి వెళ్లాడు. రాత్రి అయినా ఇంటికి రాలేదు. దీంతో అతడి భార్య లలిత ఆదివారం ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ బాబులాల్ తెలిపారు.

ఘనంగా సీపీఐఎంఎల్ పునఃనిర్మాణ 50వ వార్షికోత్సవం

కాశీబుగ్గ, ఆగస్టు 11: వరంగల్ 3వ డివిజన్ స్టాలిన్‌నగర్‌లో ఆదివారం సీపీఐఎంఎల్ పునఃనిర్మాణ 50వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి అక్కెనపల్లి యాదగిరి అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో రవిరాకుల ప్రసంగి, జన్ను ప్రవీణ్, పాషా, జనగాం నాగరాజు, ఏనుగంటి రాజలింగం, సిలువేరు సుస్మిత, శ్రీనివాస్, కంది రవి, పట్టం మొగిలి, కుమార్, శంకరాచారి, సదయ్య, కందాల నీలమ్మ, సంపత్ మనీలా, మాలతి, ఉమ, గడ్డం, రమేశ్, నరేందర్, వినయ్, గౌస్ పాషా, కనకలక్ష్మి పాల్గొన్నారు.

ఈత మొక్కల పంపిణీ

పర్వతగిరి, ఆగస్టు 11: మండలకేంద్రంతోపాటు కల్లెడ, బూరుగుమళ్లలో ఆదివారం గీత కార్మికులకు ఎక్సైజ్ సీఐ స్వరూప నేతృత్వంలో ఈత మొక్కలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది, గౌడ సంఘం నాయకులు పుల్లూరి సారయ్య గౌడ్, వీరస్వామిగౌడ్ పాల్గొన్నారు.

ఘనంగా కట్టమైసమ్మకు పూజలు

వర్ధన్నపేట, ఆగస్టు 11: మండలకేంద్రంలోని కోనారెడ్డి చెరువుకట్టపై ఉన్న కట్టమైసమ్మ ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కట్టమైసమ్మ ఆలయం జీర్ణావస్థకు చేరుకోవడంతో దేవాలయ నిర్మాణం, అమ్మవారి పునఃప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని పట్టణ ప్రముఖులు చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్ పూజల్లో పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

గీసుగొండ, ఆగస్టు 11: కాకతీయ యూనివర్సిటీలో దూరవిద్యలో డిగ్రీ, పీజీ ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు దూరవిద్య కోఆర్డినేటర్ శ్రీకాంత్ తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు ఇంటర్ మెమో, పాస్‌ఫొటో, కులం, ఆదాయం సర్టిఫికెట్ల తీసుకొని ధర్మారంలోని ఎస్ఎస్ డిగ్రీ కళాశాలలో అందజేయాలని కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫార్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043.
NTW-318996

Wanted Sr.Pastor & Asst Pastor

★ అన్రుహ్పురా సెంటెనరీ బాప్టిస్ట్ చర్చి, జనగాం మా చర్చి సంఘాన్ని ఆధ్యాత్మిక వృద్ధిలో, ఆరాధనలో మరియు సేవలో నడిపించడానికి మేము దయగల మరియు దూరదృష్టి గల రెవరెండ్ పాస్టర్ మరియు అసోసియేట్ పాస్టర్ కోరుతున్నాము. మరిన్ని వివరాల కోసం దయచేసి సెక్రటరీ మంగోలి సైలాస్ మరియు వైస్ ప్రెసిడెంట్ పగిడిపాటి నంద కిషోర్‌లను సంప్రదించండి:
సెల్: 8523811853/9573170003
NTW-00000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు

రాష్ట్రంలో అధ్వానంగా హాస్టళ్ల పరిస్థితి

కరీమాబాద్, ఆగస్టు 11: రాష్ట్రంలో సాంఘిక సంక్షేమ హాస్టళ్ల పరిస్థితి అధ్వానంగా ఉందని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ఎల్‌మూర్తి, తాళ్ల నాగరాజు అన్నారు. ఉర్సు గుట్టలో ఆదివారం ఎస్ఎఫ్ఐ రాష్ట్రస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని హాస్టళ్లలో వసతులు కరువైనట్లు చెప్పారు. నాసిరకం భోజనంతో విద్యార్థులు అనారోగ్యాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్నాయని ధ్వజమెత్తారు. విద్యా సంస్థల్లో సమస్యలను పరిష్కరించి, వెంటనే ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

సమావేశంలో మాట్లాడుతున్న గుండా ప్రకాశ్‌రావు

'ప్రతి ఒక్కరికీ రిజిస్ట్రేషన్ చేయిస్తాం'

గిర్మాజీపేట, ఆగస్టు 11: పట్టణ ఆర్యవైశ్య మ్యూచువల్ ఎడెడ్ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ పేరుతో ఇప్పటి వరకు దాదాపు 400 మందికి పైగా రిజిస్ట్రేషన్ చేయించామని, మిగతా బొల్లికుంట ఫేజ్-2 వెంచర్‌లో డబ్బులు కట్టిన ప్రతి ఒక్కరికీ త్వరలోనే రిజిస్ట్రేషన్ చేయిస్తామని సంఘం అధ్యక్షుడు, మాజీ మేయర్ గుండా ప్రకాశ్‌రావు హామీ ఇచ్చారు. రామన్నపేట సుశీల్‌గార్డెన్‌లో ఆదివారం హౌసింగ్ సొసైటీ సభ్యులతో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకాశ్‌రావు మాట్లాడుతూ డబ్బులు చెల్లించిన వారికి లే అవుట్‌తో ప్లాట్ల రిజిస్ట్రేషన్ చేయిస్తానని, దీంట్లో ఎలాంటి సందేహం లేదని, తనపై కొందరు కావాలని బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని, వారి మాటలు నమ్మొద్దని సభ్యులను కోరారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి మాదారపు రాజేశ్వరరావు, అయిత ప్రసాద్, గుండా ముక్తేశ్వర్, అల్లాడి వీరభద్రయ్య, అశోక్, గాదె వాసుదేవ్, వేణుగోపాల్ పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

దుగ్గొండి, ఆగస్టు 11: అక్రమంగా నిల్వ చేసిన 14 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు ఆదివారం తెలిపారు. నాచినపల్లి, మహ్మదాపురంలో లక్క నరేశ్, అల్లె మహేందర్ 30 వేల విలువైన 14 క్వింటాళ్ల బియ్యం తరలిస్తుండగా పట్టుకొని సివిల్ సప్లయ్ అధికారులకు అప్పగించినట్లు తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న పెరుమాండ్ల లక్ష్మణ్

నాలాలపై ఆక్రమణలను కూల్చివేయాలి

కాశీబుగ్గ, ఆగస్టు 11: వరంగల్‌లోని నాలాలపై నిర్మించిన అక్రమ నిర్మాణాలను వెంటనే కూల్చివేయాలని చెరువుల పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు పెరుమాళ్ల లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ఆదివారం కాశీబుగ్గలో కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హనుమకొండ, కాజీపేట తోపాటు 66 డివిజన్లలో పలుచోట్ల 10 ఫీట్లు, 20 ఫీట్లు నాలాలపై అక్రమ నిర్మాణాలు చేపట్టారన్నారు. అలాగే, బఫర్ జోన్‌లో జీప్లస్ వన్, జీప్లస్ టు భవనాలు అక్రమంగా నిర్మించారని, గతేడాది తొమ్మిది సార్లు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. దేశాయిపేట చిన్నవడ్డెపల్లి చెరువు, రామకృష్ణకాలనీ, 34వ డివిజన్ శివనగర్‌లో, మట్టెవాడ కోట చెరువు సమీపంలో, ఉర్సు రంగసముద్రం, కాజీపేట బంధం చెరువు, హసన్‌పర్తి పెద్ద చెరువు సమీపంలో నాలాలపై అక్రమ నిర్మాణాలు చేసినట్లు ఆరోపించారు. ఆయన వెంట పోతన వెంకటేశ్వర్లు, బాస్కుల హరినారాయణ, గణిపాక క్రాంతికుమార్, సిలువేరు నగేశ్ ఉన్నారు.

నేత్ర వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నాగరాజు

పేదల ఆరోగ్య రక్షణకు చర్యలు

వర్ధన్నపేట, ఆగస్టు 11: గ్రామాల్లోని పేదల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు అన్నారు. మండలకేంద్రంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో శంకర నేత్రాలయం, నాట్యజ్యోతి కూచిపూడి డ్యాన్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అరుణ, లీగల్‌సెల్ రాష్ట్ర నాయకుడు నిమ్మాని శేఖర్‌రావు, నేత్ర వైద్యులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకారం

నర్సంపేట, ఆగస్టు 11: నర్సంపేట మార్కెట్ కమిటీ ఆదివారం ప్రమాణస్వీకారం చేసింది. అధ్యక్షుడిగా పాలాయి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా శాఖమూరి హరిబాబు, సభ్యులుగా బొల్లు రమేశ్, కొల్లూరి మధుకర్, చీర అశోక్, కోరె కుమారస్వామి, హింగె రామారావు, చిల్పూరి జ్యోతి, అజ్మీరా ధంజ్య, డక్క శ్రీనివాస్, సలావుద్దీన్ అయూబ్, గట్టి సారంగపాణి, స్వామిశెట్టి ప్రభాకర్, బండారి దామోదర్, దుగ్గొండి పీఏసీఎస్ చైర్మన్, నర్సంపేట మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజిని ప్రమాణం చేశారు.


ప్రమాణం చేస్తున్న మార్కెట్ కమిటీ ప్రతినిధులు

పచ్చదనం సరే.. పరిశుభ్రత ఏది?

- తూతూ మంత్రంగా స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం
- చెత్తాచెదారంతో దర్శనమిస్తున్న డ్రైనేజీలు, రోడ్లు
- అధికారుల తీరుపై ప్రజల మండిపాటు

అమీనాబాద్‌లో అపరిశుభ్రంగా ఉన్న డ్రైనేజీ

రోడ్డు పక్కనే పేరుకుపోయిన చెత్త

చెన్నారావుపేట, ఆగస్టు 11: రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని మండలంలో తూతూ మంత్రంగా నిర్వహించారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పేరుకు మాత్రమే కార్యక్రమాలు నిర్వహించారని, క్షేత్రస్థాయిలో చేసిందేమీ లేదని ప్రజలు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. ఐదు రోజుల కార్యక్రమాల్లో అధికారులు కేవలం మొక్కలు నాటడంపై దృష్టి సారించారనే విమర్శలు ఉన్నాయి. మండలకేంద్రంలోని ప్రధాన వీధుల్లో రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు పెరిగి దోమలతో గ్రామస్తులు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. డెంగ్యూ జ్వరాలతో రోగాలబారిన పడుతున్నా కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. అధికారులు బావులు, వాటర్ ట్యాంక్‌లను శుభ్రం చేయకపోవడంతో కొన్ని గ్రామాల్లో యువకులే శుభ్రం చేసుకుంటున్నారు. ఇటీవల జల్లి గ్రామంలో యువకులు మంచినీటి బావిని శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ చల్లారు. డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాల్సిన జీపీ సిబ్బంది పట్టించుకున్న దాఖలాలు లేవు. శుభ్రతపై గ్రామాల్లో కార్యదర్శులను ప్రజలు నిలదీస్తున్నా మౌనంగా ఉండడం తప్ప ఏమీ చేయలేకపోతున్నారు. దీనికి కారణం జీపీల్లో సర్పంచ్‌లు లేకపోవడం, గ్రామంలో ఏ పని చేయాలన్నా ప్రత్యేక అధికారి సంతకం కోసం వేచి చూడాల్సి వస్తున్నదని కార్యదర్శులే చెబుతుండడం కొసమెరుపు. మండలంలోని ఓ ప్రధాన గ్రామంలో ఉన్న కొద్ది పాటి నిధులతో పనులు చేయిస్తానని కార్యదర్శి చెబుతున్నా ప్రత్యేక అధికారి మాత్రం గ్రామసభ నిర్వహించేందుకు సమయం లేదని చెప్పడం గమనార్హం. నిధుల కొరత, ప్రత్యేక అధికారుల పాలన వల్లే గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడుతున్నదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు కురుస్తున్నందున అధికారులు పరిశుభ్రతపై దృష్టి సారించాలని కోరుతున్నారు.

కరీమాబాద్: వేడుకల్లో పాల్గొన్న నన్నపునేని నరేందర్

కాశీబుగ్గ: బోనాలతో తరలివెళ్తున్న కుమ్మరి పూజారులు

ఘనంగా పోచమ్మ బోనాలు

పోచమ్మమైదాన్/కాశీబుగ్గ/నర్సంపేటరూరల్/గీసుగొండ/ఖానాపురం, ఆగస్టు 11: శ్రావణమాసం ప్రారంభంతో ఆదివారం జిల్లావ్యాప్తంగా పోచమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు. వరంగల్ పోచమ్మమైదాన్‌లోని పోచమ్మ తల్లికి మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ కుమ్మరుల తొలి బోనాల పండుగకు హాజరై పూజలు చేశారు. కార్యక్రమంలో ఆకారపు మోహన్, మోడెం ప్రవీణ్, వంశీ, శ్రీధర్ పాల్గొన్నారు. అలాగే, వరంగల్ అండర్ రైల్వేగేట్ ప్రాంతంలోని మైసమ్మ పోతలింగన్న సహిత శిఖర కలశ ప్రతిష్ఠ మహోత్సవంలో భాగంగా చేపట్టిన బోనాల వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పాల్గొన్నారు. కాశీబుగ్గ ప్రాంతంలోని పోచమ్మ ఆలయంలో తొలి బోనాన్ని కుమ్మరి పూజారులు అమ్మవారికి సమర్పించారు. మహిళలు నెత్తిన బోనం ఎత్తుకొని డప్పుచప్పుల మధ్య ఆలయానికి చేరుకున్నారు. అనంతరం అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలలో ఈవో జి.శేషగిరి, పూజారులు ఓరుగంటి రాజేందర్, కందికొండ కుమారస్వామి, ముప్పారపు ఉపేందర్, ఓరుగంటి అర్జున్ పాల్గొన్నారు. నర్సంపేట మండలంలోని అన్ని గ్రామాల్లో పోచమ్మకు ఘనంగా బోనాలు సమర్పించారు. మహిళలు బోనాలతో తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. గీసుగొండలో పోచమ్మ బోనాలను వైభవంగా నిర్వహించారు. ఖానాపురంలో పోచమ్మకు ఘనంగా బోనాలు సమర్పించారు.

8 మంది పేకాటరాయుళ్లపై కేసు

ఖిలావరంగల్, ఆగస్టు 11: పేకాడుతున్న ఎనిమిది మందిపై కేసు నమోదు చేసినట్లు టాస్క్ ఫోర్స్ ఏసీపీ ఏ మధుసూదన్ తెలిపారు. ఖిలావరంగల్‌లో మేకల రమేశ్ ఇంట్లో పేకాడుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు ఆదివారం టాస్క్ ఫోర్స్ సీఐ రాజు, ఆర్ఎస్సై భానుప్రకాస్ సిబ్బందితో కలిసి సోదాలు నిర్వహించారు. తూర్పుకోటకు చెందిన సూరిశెట్టి ప్రమోద్, ఎండీ జజీల్, రావుల రమేశ్, తోట శ్రీనివాస్, మేకల రమేశ్, బంగారి సాగర్, బంగారి రాజు, గంగవేని గణేశ్‌ను అదుపులోకి తీసుకున్నారు. వీరి నుంచి రూ.10,290 నగదు, ఏడు మొబైళ్లను స్వాధీనం చేసుకొని మిల్స్‌కాలనీ పోలీసులకు అప్పగించినట్లు ఏసీపీ తెలిపారు.

శివనగర్‌లో చోరీ

ఖిలావరంగల్, ఆగస్టు 11: శివనగర్‌లో చోరీ జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికులు, బాధితుల తెలిపిన కథనం ప్రకారం.. శివనగర్ నాలుగు జెండాల సమీపంలో నివాసముంటున్న ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగి కొత్తగట్టు నరసింహమూర్తి తన కుటుంబ సభ్యులతో కలిసి ఈ నెల 5న హైదరాబాద్‌కు వెళ్లాడు. తిరిగి ఆదివారం ఉదయం ఇంటికి వచ్చి చూడగా తలుపులు తొలగించి ఉన్నాయి. దొంగతనం జరిగినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చాడు. దీంతో క్లూస్ టీ, డాగ్ స్క్వాడ్‌తో క్లూస్ సేకరించారు. బీరువాలోని రూ. 15 వేల నగదు, 20 తులాల బంగారు ఆభరణాలు అపహరణకు గురైనట్లు బాధితుడు ఫిర్యాదు చేశాడని పోలీసులు తెలిపారు. కాగా, సెంట్రల్‌జోన్ డీసీపీ షేక్ సలీమా ఘటనా స్థలాన్ని పరిశీలించారు.

రాయపర్తిలో దారి దోపిడీ

రాయపర్తి, ఆగస్టు 11: మండలకేంద్రం శివారులోని వరంగల్-ఖమ్మం జాతీయ రహదారిపై ఆదివారం సాయంత్రం దారి దోపిడీ జరిగినట్లు హెడ్‌కానిస్టేబుల్ గుడికందుల రవీందర్ తెలిపారు. మహబూబాబాద్ జిల్లా పెదవంగర మండలంలోని వడ్డేకొత్తపల్లికి చెందిన సాయిని భవిత-వెంకటేశ్వర్లు దంపతులు హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం పంథినిలోని ఏకశిలా పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న తమ కుమార్తె పుట్టినరోజు వేడుకలకు హాజరయ్యారు. తిరుగు ప్రయాణంలో బైక్‌పై రాయపర్తి డబుల్ బెడ్‌రూం ఇండ్ల సముదాయం వద్దకు చేరుకోగానే వెనకాలే ద్విచక్ర వాహనంపై వచ్చిన దుండగులు బ్యాగును లాక్కొని పారిపోయారు. బ్యాగులో 10 గ్రాముల బంగారు గొలుసు, 2.5 గ్రాముల బంగారు ఉంగరం, రూ. 2 వేల నగదు, మొబైల్ ఉన్నట్లు బాధితులు తెలిపారు. ఈ మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ తెలిపారు.

'తీర్పులో సామాజిక న్యాయం'

నర్సంపేట, ఆగస్టు 11: సుప్రీం కోర్టు తీర్పులో సామాజిక న్యాయం ఉందని దళితరత్న కల్లెపల్లి ప్రణయదీప్‌మాదిగ అన్నారు. నర్సంపేటలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ కోసం 30 ఏళ్లుగా సాగిన ఉద్యమానికి సుప్రీం కోర్టు అనుకూలంగా తీర్పు ఇచ్చి సంపూర్ణ న్యాయం చేసిందన్నారు. నర్సంపేటలో సోమవారం సుప్రీం కోర్టు తీర్పునకు కృతజ్ఞతగా ధర్మ విజయ దండోరా ప్రజాప్రదర్శన ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నెల 13న చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలని కోరారు. ఆయన వెంట నాయకులు విజయ్, చింతం సిద్దూ, కట్ల రాజశేఖర్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మురళీధర్‌రావు

'రైతులను రెచ్చగొట్టే యత్నాలు సరికాదు'

నల్లబెల్లి, ఆగస్టు 11: అధికార పార్టీతో కుమ్మక్కై అమాయక రైతులను రెచ్చగొట్టేందుకు పోలీసులు యత్నించడం సరికాదని బీఆర్ఎస్ నాయకుడు, ప్యాక్స్ చైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్‌రావు అన్నారు. రుణమాఫీ సందర్భంగా ఆధార్ మిస్‌మ్యాచ్‌లో నెలకొన్న గందరళంపై పీఏసీఎస్ కార్యాలయంలో ఆదివారం పాలకమండలి సమావేశం నిర్వహించారు. రుణమాఫీ కోసం రాష్ట్ర ప్రభుత్వం రైతుల వివరాలను కోరగా, 2024 మే 5న పీఏసీఎస్ నుంచి రుణం తీసుకున్న ప్రతి రైతు సమాచారాన్ని ప్రభుత్వానికి అప్‌లోడ్ చేసినట్లు చెప్పారు. ఈ క్రమంలో కంప్యూటర్ ఆపరేటర్ తప్పిదం వల్ల ఆధార్ మిస్‌మ్యాచ్ అయినట్లు చెప్పారు. ఇలాంటి ఘటనలు రాష్ట్రవ్యాప్తంగా ఉన్నట్లు గుర్తుచేశారు. బాధిత రైతుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం 32 పార్మెట్‌ను తీసుకొచ్చిందన్నారు. ఈ పార్మెట్‌లో రైతుల ఆధార్ నంబర్లను నమోదు చేస్తారన్నారు. ప్రభుత్వం నెల రోజుల గడువు ఇచ్చిందన్నారు. కొంతమంది నాయకులు రాజకీయ లబ్ధి కోసం బాధిత రైతులను రెచ్చగొడుతూ తమపై తప్పుడు కేసులు బనాయిస్తూ అర్థరహితమైన ఆరోపణలు చేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సమావేశంలో డైరెక్టర్లు ముత్యాల సాంబయ్య, ఉప్పుల రవి, భూక్యా దేవ్‌సింగ్, కామెర రమ, కొమురయ్య పాల్గొన్నారు.

పాకాలలో పర్యాటకుల సందడి

ఖానాపురం, ఆగస్టు 11: పాకాల సరస్సు మత్తడి పోస్తూ కనువిందు చేస్తుండడంతో అందాలను వీక్షించేందుకు ఆదివారం పర్యాటకులు భారీగా తరలివచ్చారు. యువతీ యువకులు మత్తడిలో తడస్తూ ఆడిపాడి సంతోషంగా గడిపారు. పాకాల తూము పైనుంచి అందాలను వీక్షించారు. బోటింగ్ సౌకర్యాన్ని పునరుద్ధరించకపోవడంపై పర్యాటకులు అసంతృప్తి వ్యక్తం చేశారు.

మత్తడి వద్ద సందడి చేస్తున్న పర్యాటకులు


గట్టికల్‌లో బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎర్రబెల్లి

బాధిత కుటుంబాలకు ఎర్రబెల్లి పరామర్శ

రాయపర్తి, ఆగస్టు 11: మండలంలోని పలు గ్రామాల్లో బాధిత కుటుంబాలను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదివారం పరామర్శించారు. గట్టికల్‌కు చెందిన నర్సింహుల సోమయ్య, మైలారంలో కనుకుట నర్సయ్య, లేతాకుల కొమ్మలమ్మ, తాళ్ల యాదవరెడ్డి, మొరిపిరాలలో బుర్ర రాజిరెడ్డి, పన్యానాయక్ తండాలో మాజీ సర్పంచ్ నునావత్ జయరాంనాయక్, సన్నూరులో కుందూరు సంతోష్‌కుమార్, గడ్డమీది శ్రీనివాస్ కుటుంబాలకు పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల నాయకులు చెవ్వు కాశీనాథం, రంగు కుమార్, చిన్నాల శ్రీనివాస్, వనజ, లక్ష్మీనారాయణ, రఘు, ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, చందు రామ్‌యాదవ్ ఉన్నారు. అలాగే, మైలారంలో మండలకేంద్రానికి చెందిన మాజీ ఎంపీటీసీ బిల్ల రాధికారెడ్డి-సుభాష్‌రెడ్డి ఏర్పాటు చేసిన కోళ్ల పరిశ్రమను ఎర్రబెల్లి ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బిల్ల సుధీర్‌రెడ్డి, ఆకుల సురేందర్‌రావు, అనిమిరెడ్డి, నర్సయ్య, నయూం, మధు, వేణు, ప్రభాకర్, ప్రసాద్, ఉపేంద్రాచారి పాల్గొన్నారు.

జైపాల్‌రెడ్డి మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న పెద్ది

బీఆర్ఎస్ రుద్రగూడెం అధ్యక్షుడి మృతి

నల్లబెల్లి, ఆగస్టు 11: బీఆర్ఎస్ రుద్రగూడెం గ్రామ అధ్యక్షుడు అబ్బు జైపాల్‌రెడ్డి అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి గ్రామానికి చేరుకొని జైపాల్‌రెడ్డి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పెద్ది వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సారంగపాణి, ప్యాక్స్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్‌రావు, నాయకులు కోటిలింగాచారి, మోహన్‌రెడ్డి, సూరయ్య, సాంబరెడ్డి, అమరేందర్‌రెడ్డి, రాజిరెడ్డి, రామచంద్రారెడ్డి, వినోద్, వినయ్, సదానందం, మహేశ్‌రెడ్డి, మొగిలి పాల్గొన్నారు.

వార్షికోత్సవంలో పాల్గొన్న సభ్యులు

ముస్లిం సంక్షేమ సంఘం మూడో వార్షికోత్సవం

పోచమ్మమైదాన్, ఆగస్టు 11: ఆటోనగర్‌లోని లక్ష్మీగార్డెన్‌లో తెలంగాణ రాష్ట్ర ముస్లిం బీసీ-ఈ 4 సంక్షేమ సంఘం 3వ వార్షికోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షుడు మహ్మద్ సలీం అధ్యక్షతన, ప్రధాన కార్యదర్శి షేక్ మసూద్ అలీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు షేక్ ఫకృద్దీన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా అధ్యక్షుడిగా శంభునిపేటకు చెందిన మహ్మద్ ఉల్ఫత్‌ను ఎంపిక చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు చాంద్, గౌస్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఫరీద్, కోశాధికారి హమీద్, చీఫ్ అడ్వైసర్ యాకుబ్ అలీ, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ఖాసీం, గ్రేటర్ హనుమకొండ అధ్యక్షుడు ఇస్మాయిల్, రాష్ట్ర కార్యదర్శి అంజద్, సభ్యులు మహమూద్ ఘనీతోపాటు రాష్ట్రంలోని 33 జిల్లాల అధ్యక్షులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. కాగా, శంభునిపేటకు చెందిన ఎండీ ఉల్ఫత్‌ను నాలుగో సారి తెలంగాణ రాష్ట్ర ముస్లిం బీసీ-ఈ 4 సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

చర్చలో మాట్లాడుతున్న అధికారులు, వక్తలు

రెవెన్యూ ముసాయిదా బిల్లుపై చర్చ

ఖిలావరంగల్, ఆగస్టు 11: కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో తెలంగాణ తహసీల్దార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రెవెన్యూ ముసాయిదా బిల్లు 2024పై సుదీర్ఘంగా చర్చ జరిగింది. డిప్యూటీ కలెక్టర్ అసోసియేషన్